కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి -నెల్లూరు

నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని వెంకటేశ్వరపురం సెక్టర్ పరిధిలోని వైకుంఠపురం అంగన్వాడి సెంటర్లో సోమవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్నమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రిపాలు ఇవ్వాలి అన్నారు ముర్రిపాలలో కొలెస్ట్రాంగ్ ఉంటుందని అది బిడ్డకు మొదటి టీకాగా ఆరు నెల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని వారు అన్నారు.ఆపరేషన్ చేయించుకున్న తల్లి సహాయకురాలు ద్వారా కూడా బిడ్డకు తల్లిపాలు పట్టించ వచ్చని బిడ్డకు తల్లిపాలు మొదటి టీకాగా పనిచేస్తుందని బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అదనంగా ఆహారం అందించాలని వారు కోరారు. అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ ప్రసన్న, భాగ్యమ్మ, రవణమ్మ,సన్నమ్మ, మమత, రాధమ్మ, వన చెంచులు హసీనా మరియు హెల్త్ సూపర్వైజర్ కరుణ,ఎఎన్ఎం లు సీనమ్మ, కళ్యాణి స్కూల్ హెడ్మాస్టర్ శాంతి మహిళా పోలీసు లలితమ్మ ఉన్నారు.

స్మార్ట్ మీటర్లు బిగించొద్దు.. భారాలు మోపొద్దు..!

వామపక్షాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసనలు

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు :విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలు తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నగరంలోని మిలీనియం విద్యుత్ సబ్ స్టేషన్, పడారుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్, 17వ డివిజన్ పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ప్రదర్శనలు, ధర్నా నిర్వహించారు. వామపక్ష పార్టీల నాయకులు, విద్యుత్ వినియోగదారులు ప్రజల నెత్తిన గుది బండగ మారే స్మార్ట్ మీటర్లు మాకొద్దు.. అదానీ కంపెనీకి విద్యుత్ వ్యవస్థను అమ్మివేసే విధానాలలో భాగంగా ప్రజలపై భారాల మోపొద్దు..అని ఇంటూ నినాదాలు చేస్తూ నగరంలో ప్రదర్శన నిర్వహించారు. సోమవారం మినీ బైపాస్ లోని జ్యోతి రావు పూలే విగ్రహం సెంటర్ నుండి ర్యాలీ మిలీనియం విద్యుత్ సబ్ స్టేషన్ వరకు నిర్వహించారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ నాయకులు రామరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాంబాబు, ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి బసవరాజు,సిపిఐ ఎంఎల్ నాయకులు యానాదయ్యలు ప్రసంగించారు. అనంత రం మీడియాతో మాట్లాడుతూ అదాని కంపెనీకి విద్యు త్ రంగాన్ని అప్పనంగా కట్టబెట్టేందుకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని ప్రజలకు పిలుపునిచ్చిన కూటమి ప్రభుత్వ నాయకులు అధికారం రాగానే వాటిని వేగంగా బిగించేందుకు చర్యలు చేపట్టడం సిగ్గు పడా ల్సిన చర్య అన్నారు. తక్షణమే స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలు ఉపసంహరించు కోవాలన్నారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు , కార్యదర్శివర్గ సభ్యులు పి. సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, సిపిఐ నాయకులు సిరాజ్, షాన్వాజ్, సిపిఎం నగర కమిటీ సభ్యులు చిరంజీవి ఫయాజ్, రమణారెడ్డి, జాఫర్ వామపక్ష నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

17వ డివిజన్‌లో..

పడారుపల్లి సబ్ స్టేషన్ వద్ద ..

సిపిఎం 23, 24 డివిజన్ శాఖల ఆధ్వర్యంలో అదాని విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్స్ బిగించ కుండా, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేస్తున్న వాటికి వ్యతిరేకంగా పడారుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ బీవఎష్ట్రఓ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పెంచల నరసయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరెంటు చార్జీలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, తొమ్మిది నెలల్లోనే 15,485 కోట్లు సర్దుబాటు చార్జీల రూపంలో భారం వేసింది. గత ప్రభుత్వ బాటలోనే ఈ ప్రభుత్వం నడుస్తుందని దుయ్యబట్టారు. 23, 24 శాఖా కార్యదర్శులు ఒంగోలు సుధీర్, కె సురేష్, నాయకులు బి. మురళి, బి. చిన్నయ్య, కే. సుబ్బారావు, జి. చైతన్య, టీ. మదన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

పడారుపల్లి సబ్‌స్టేషన్ వద్ద..

17వ డివిజన్ పరిధిలో: కూటమి ప్రభావం విద్యుత్ ఛార్జీలను విచ్చల విడిగా పెంచుకుంటూ ప్రజలపై ఆర్థిక భారాలు మోపడం సరికాదని , స్మార్ట్ మీటర్లను బిగించే చర్యలను ప్రభుత్వం తక్షణమే నిర్మించుకోవాలని 17వ డివిజన్ సిపిఎం శాఖ డిమాండ్ చేసింది. 17 డివిజన్ సిపిఎంధ్వర్యంలో అపోలో సెంటర్ దగ్గర నుంచి ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ర్యాలీ జరిగే అనంతరం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఎం రూరల్ కార్యదర్శి కొండ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టండి.. అని చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూటమి ప్రభుత్వం పాత విధానాన్నికొనసాగించడం సరికాదన్నారు.17 డివిజన్ శాఖ కార్యదర్శి ఎస్ కె నజీర్ మాట్లాడుతూ ఓట్ల కోసం నాన్న కుస్తీలు పడ్డ తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజల్ని మరింత ఇబ్బందులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహిళా శాఖ కార్యదర్శి పి మహాలక్ష్మమ్మ ఎస్కే భవాని నారాయణమ్మ, మల్లికార్జున మధు బి ప్రసాద్ వసీం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

'అనిల్' నవ్వారని..ఆరు గంటల విచారణ..!

పోలీసుల విచారణకు హాజరైన అనిల్‌కుమార్‌యాదవ్

డిఎస్‌పి కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలో సభలో ఉన్న మాజీ మంత్రి పి.అనిల్‌కుమార్ యాదవ్ నవ్వారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలో పోలీసులు విచారణ చేపట్టారు. సోమవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు రూరల్ డిఎస్‌పి కార్యాలయానికి హాజర య్యారు. ఆ సమయంలో ఆయన అనుచరులు, వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. పోలీ సులు అనంతరం వారికి అక్కడ నుంచి చెదం గొట్టారు. కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి అనిల్‌కుమా యాదవ్‌ను విచారించారు. ఇటీవల కోవూరులో జరిగిన వైసిపి కార్యాకర్తల సమావేశంలో మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ సభలో ఉన్న అనిల్‌కుమార్ యాదవ్ నవ్వారనే ఆరోపణలతో ఆయనపై కేసు నమోదు చేశారు. ఏ1గా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఏ2గా అనిల్‌కుమార్‌ను చేర్చారు. ఇటీవల నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని పోలీసుల మూడు గంటలు విచారణ చేశారు. ఏ2 గా ఉన్న అనిల్ ఈ రోజు పోలీసుల ఎదుట హాజరయ్యారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఆరు గంటల పాటు విచారణ చేపట్టారు. కేవలం నవ్వినందుకే ఇన్ని గంటలు విచారణ చేస్తారని వైసిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనింగ్ కేసులో అనిల్‌కు మార్‌యాదవ్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆయనను విచారించి పంపారు. డిఎస్‌పి కార్యాలయం ఎదుట అనిల్‌కుమార్ మాట్లాడుతూ నవ్వినందుకు ఆరు గంటలు విచారించారని, వారు అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వంగా సమాధారాలు రాసి ఇచ్చానని తెలిపారు. తనను ఆరు గంటలు ఎందుకు విచారించారో అర్థం కావడం లేదని, కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ పాలన సాగిస్తోందని విమర్శించారు

జగన్‌తో ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి భేటి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం భేటి అయ్యారు. ఉదయం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన జిల్లా రాజకీయ పరిస్థితులు చర్చించడానికి మధ్యాహ్నం 4 గంటలకు తాడేపల్లిలోని జగన్ నివాసంలో భేటి అయ్యారు. జిల్లాలో పరిస్థితులు..ఇటీవల నెల్లూరులో జరిగిన జగన్మోహన్ రెడ్డి పర్యటన.. తదితర విషయాలను గురించి మాట్లాడినట్లు తెలిసింది. 11 నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల సమిష్టి కృషితో.. కార్యక్రమం విజయవం తమైందని చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఆంక్షలు విధించి జనాలు రాకుండా రోడ్లు తవ్వించినప్పటికీ 25 వేల మంది కి పైగా ..ప్రజలు హాజరై.. కార్యక్రమాన్ని.. దిగ్విజయం చేశారని తెలిపారు. నెల్లూరు జిల్లాకు రావడం పట్ల కార్యకర్తలందరూ.. జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారన్న.. విషయాన్ని అధినేతకు తెలియజేశారు. అనంతరం పార్టీ పటిష్టత గురించి.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ సమన్వయకర్తల సమిష్టి కృషితో.. జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని చంద్రశేఖర్ రెడ్డి. అధినేతకు వివరించారు.

జగన్‌తో చంద్రశేఖర్‌రెడ్డి

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి..

కలెక్టర్‌కు ఎపిడబ్లుజెఎఫ్ నేతల విజ్ఞప్తి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పత్రి బాలకృష్ణ కోరారు. ఆగస్టు 4 జర్నలిస్టుల హక్కుల దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన భవన్ ప్రాంగణం వద్ద జర్నలిస్టుల సమస్యల గురించి కలెక్టర్ ఓ .ఆనంద్ కు వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ,ఏపీ బీజేఏ రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిందన్నారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టులకు సంబంధించి హెల్త్ కార్డులు అప్లై చేసుకున్నప్పటికీ కార్పొరేట్ హాస్పిటల్స్ వైద్యం నిరాకరిస్తున్నాయని ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇంటి స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించే ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టు వృత్తి ప్రమాదంలో పడిందన్నారు. జర్నలిస్టులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ప్రభుత్వాలు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అర్హులైన ప్రతి జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరారు .బీహార్ ప్రభుత్వం జర్నలిస్టులకు పెన్షన్ మొత్తాన్ని ఆరువేల నుంచి 15000 పెంచిందని చెప్పారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు వీలుగా రాష్ట్రంలో హోం శాఖ మంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ జిల్లాలో ఉన్నత పోలీసు అధికారులతో కూడిన కమిటీలు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె సుధాకర్ ,ఏపీ బీజేఏ జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు నరసింహులు, కే కోటేశ్వరరావు, యు.వి.రమణయ్య, ఆర్.మాధవయ్య, పి.వెంకటేశ్వర్లు, కె.బాబు, డి.మహేష్, జి.కరుణానిధి, ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

రెండో రోజు 'కాకాణి' విచారణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని సిట్ అధికారులు రెండో రోజు సోమవారం విచారించారు. వెంకటాచలంలో 60 ఎకరాలు ప్రభుత్వ భూమిని కాజేసే విషయంలో ఆయన ఆ కేసును ఎదుర్కొంటున్నారు. రెండు నెలల నుంచి ఆయన నెల్లూరు సెంటర్ జైల్లో రిమాండ్‌లో కొనసాగుతున్నారు. భూ కుంభకోణానికి సంబందించి కోర్టు ఆదేశాలతో సిట్ అదికారులు ఆదివారం విచారణ చేపట్టారు. సోమవారం ఉదయం నెల్లూరు సెంటర్ జైలు నుంచి సిట్ అధికారులు విచారణకు తీసుకెళ్లారు. కొత్తూరులోని పోలీసుల ట్రైనింగ్ సెంటర్‌కు తీసుకెళ్లారు సాయంత్రం 5 గంటల వరకు విచారించిన అధికారులు ఆయనను మళ్లీ జైలుకు తరలించారు.

'ప్రకాశం' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఐటీ సంస్థ ఆర్జే టెక్నాలజీస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సంస్థ రూ.3 లక్షల వార్షిక వేతనంతో "సాఫ్ట్‌వేర్ డెవలపర్" పోస్టులకు నియామకాన్ని చేపట్టింది.పరీక్ష విధానం మూడు దశలుగా జరిగింది. రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్ ఆర్ ఇంటర్వ్యూ ఈ దశలన్నింటిలో తమ ప్రతిభను చాటిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో సైబర్ సెక్యూరిటీకు చెందిన నువ్వుల మానస, దుగ్గిరెడ్డి అపూర్వ, సిఎస్ఈకు చెందిన షేక్ సమ్రిన్, ఏఐకు చెందిన అన్నేం శివ భారతి ఉన్నారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్, .ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ మాట్లాడారు. ఎంపికైన విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు అన్నారు. ఈ విజయానికి తోడ్పాటునందించిన ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు ఎన్.ఎల్. సాహిత్య, నల్లూరి సుమలత, వైస్ ప్రిన్సిపల్ హరి బాబు, శాఖాధిపతులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది అందరూ ఎంపికైన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలకసంఘం కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదులు, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో 2 అర్జీలు వచ్చినట్లు మునిసిపల్ కమీషనరు కె. అనుష తెలిపారు. అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం కందు కూరు పురపాలకసంఘ కార్యాలయం కమీషనర్ చాంబర్‌లో జరిగే ప్రజా పిర్యాదుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా మునిసిపల్ కమీషనరు కె. అనూష పట్టణ ప్రజలను కోరారు. సమస్యల పరిష్కారానికి కార్యాలయ:9177700267 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు : 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఎవరికి కేటాయించిన విధులను ఆయా శాఖల అధికారులు భాధ్యత తో నిర్వహించాలన్నారు. అందరు అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే వేడుకలతో పాటు జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో పండుగ వాతావరణం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా విద్యా శాఖాధికారులు కృషి చేయాలన్నారు. నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ ను శోభాయమానంగా అలంకరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు.జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్, ఆర్డిఓ అనూష, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిమ్మ రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి- సైదాపురం : సైదాపురం మండలం మొలకలపూండ్ల రెవెన్యూ పరిధిలోని గద్దల తిప్ప వద్ద 793 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమిలో నిమ్మ చెట్లు సాగు చేసుకుంటున్నా ఎస్సీలు ఎస్టీలు బీసీలకు సంబంధించిన భూమిలో గత నెల 26న నిమ్మ చెట్లను తొలగించిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా సోమవారం ప్రజా సంఘాలు కమ్మవారి పల్లి గ్రామంలోని నష్టపోయిన బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం తొలగించిన నిమ్మ చెట్లను పరిశీలించి సైదాపురం మండల తహసిల్దార్ తో జరిగిన ఘటనపై మాట్లారు. అనంతరం నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ గద్దల తిప్ప వద్ద ప్రభుత్వ భూమిలో నిమ్మ చెట్లు సాగు చేసుకుంటున్న తురక మస్తాన్ కుటుంబాన్ని ఉదయం 7 గంటల నుంచి నుండి సాయంత్రం 6 గంటల వరకు రాపూర్ పోలీస్ స్టేషన్ లోనే బంధించి చంటి బిడ్డలని కూడా చూడకుండా అధికారులు కుటుంబాన్ని నిర్బంధించటం నిమ్మ చెట్లు తొలగింపు ప్రక్రియ అయిన తర్వాత సైదాపురం పోలీస్ స్టేషన్ వద్ద పూచికతితో వదిలిపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. వ్యక్తిగతంగ తురక మస్తాన్ పై కక్ష సాధింపుగానే నిమ్మ చెట్లను అధికారులపై ఒత్తిడి చేయించి తొలగించానని పల్లెటి వెంకటేశ్వర్ల నాయుడు బహిరంగంగా సోషల్ మీడియా ద్వారా వీడియో లలో హల్చల్ అవుతున్న అధికారులు పల్లెటి వెంకటేశ్వర్లు నాయుడు పై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నష్టపోయిన బాధిత రైతులకు అధికారులు నష్టపరిహారం చెల్లించాలని అదే భూమిలో సాగుకు అవకాశం కల్పించాలని కోరారు. ఇంకా ఆంధ్ర ప్రదేశ్ వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటకొండ వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాల్, మల్లి నాగార్జున, సిపిఎం నాయకులు జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్ పంచేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌తో మాట్లాడుతున్న నాయకులు

ప్రభుత్వ భూమిని పరిరక్షించండి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఆక్రమణ చెర నుంచి కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు తాసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. వివరాలిలా వున్నాయి. తోటపల్లి గూడూరు మండలం నరుకూరు నరుకూరు గ్రామ పంచాయతీలోని సర్వేనెంబర్ 1-0-1,1 2 లో సుమారు 5 కోట్ల రూపాయల విలువ గలిగిన 0.59 సెంట్ల ప్రభుత్వ భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆక్రమించుకొన్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ భూమికి ఆనుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు లేఔట్ వేసి ఉన్నారని, వారు ఈ ప్రభుత్వ స్థలాన్ని కూడా ఆక్రమించేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇ సమస్య కొరకు గతంలో తోటపల్లి గూడూరు మండల తాసిల్దార్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది తాసిల్దార్ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఆ బోర్డును దౌర్జన్యంగా తొలగించి, మళ్ళీ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తునరాని తెలిపారు. అంతేకాక మరలా నరుకూరు పంచాయతీ వీఆర్వో ఈ స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా మంజూరు చేసేందుకు సచివాలయం లో నోటీసు అంటించడం జరిగిందన్నారు. దీనిని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో కోట్ల రూపాయల విలువ చేసే ఈ ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేయించి చుట్టూ కంచె ఏర్పాటు చేసి రియల్ ఎస్టేట్ అక్రమ దారుల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. తాసిల్దార్ ను వేగూరు శ్రీనివాసులు, ఊడా కిషోర్, వేగూరు వెంకయ్య, పరందామయ్య, పాకం వెంకయ్య తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

ఐసిడిఎస్ అధికారులకు ఫోన్లు అప్పగింత

నెల్లూరులో..

ప్రజాశక్తి -నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని, అన్ని యాపులను ఒకే యాప్ గా మార్చాలని, పనికిరాని ఫోన్ లను వెనక్కి తీసుకొని కొత్త ట్యాబులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం నెల్లూరు అర్బన్ సిడిపిఓ కార్యాలయంలో తమ ఫోన్లను మూటగట్టి అప్పగించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ మాట్లాడుతూ పనిచేయని ఫోన్ల కారణంగా అంగన్వాడీలు తమ పై అధికారుల ఒత్తిడికి తట్టుకోలేక మానసిక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఫోన్లు పనిచేయడం లేదని చెప్పిన అధికారులు వేధింపులకు గురి చేయడం అన్యాయమని, ఈ బాధను తట్టుకోలేక అంగన్వాడీలు తమ ఫోన్లను అప్పగిస్తున్నారని అన్నారు. సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం అంగన్వాడీలకి అనేక హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన తెలుగుదేశం పార్టీ నేతలు అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యాప్ లన్ని కలిపి ఒకే యాప్ గా చేసి కొత్త ట్యాబులు వెంటనే ఇవ్వాలని, అంగన్వాడీల వేతనం పెంచాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు బి.రజిని, ఏ. కామాక్షమ్మ, మల్లెమ్మ, సంపూర్ణ, రత్నమ్మ,నాగభూషణ మ్మ, ఉమాదేవి, ఉష,సుమతి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : పనిచేయని సెల్ ఫోన్ లను కందుకూరు అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లందరూ ప్రాజెక్టు కార్యాలయంలో సోమవారం అందజేసి నిరసన తెలిపారు. ఈ ఫోన్లు వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నాయని, . నెట్ సరిగా అందటం లేదని తెలిపారు. రిపోర్టులు ఇవ్వటం కూడా కావడం లేదన్నారు. ఈ సెల్ ఫోన్లు మాకొద్దు మంచి సెల్ ఫోన్లు ఇవ్వాలని కందుకూరు అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఆరు సెక్టార్లకు సంబంధించిన అంగన్వాడి టీచర్లు అందరూ రిటర్న్ చేశారు. నాలుగు సెక్టార్లకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుకూరు అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ గౌరవ అధ్యక్షులు సిఐటియు నాయకులు ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ పనిచేయని సెల్ ఫోన్లతో పని ఎలా జరుగుతుందని అనేక వ్యాపులు అనేక రిపోర్టు పంపించవలసిన సెల్ ఫోను పని చేయకపోతే ఎలా పని జరిగిదన్నారు. వెంటనే సెల్ఫోన్లో మార్చి వ్యాపులన్నీ ఒకే వ్యాపుగా చేసి అంగన్వాడికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.



కందుకూరులో..

జెసితో వైసిపి నేతలు భేటి

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

జిల్లాలో రైతులు సమస్యలు పరిష్కరించాలని వైసిపి నాయకులు జాయింట్ కలెక్టర్‌ను కలిశారు. సోమవారం ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగి మురళీధర్, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి , సుళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిలివేటి సంజీవయ్య,కాకాణి పూజితతో కలిసి.. రైతులు పడుతున్న ఇబ్బందులను జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ.. మెమోరాండం అందజేశారు. చంద్రశేఖ ర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో.. సమయానికి వర్షాలు కురిసి.. రైతులు పంటలు బాగా పండించుకుంటూ.. ప్రభుత్వం నుంచి రైతులు అందిస్తున్న సహకారంతో అనుకున్న సమయానికి రైతులకు విత్తనాలు ఎరువులు, అందిస్తూ.. ఎలాంటి విద్యుత్ అంతరాయాలు లేకుండా.. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ.. రైతులు ఎంతో సుభిక్షంగా ఉండేందుకు దోహదపడిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.. రైతుల కష్టాలను గాలికి వదిలేసి.. ప్రతిపక్ష.. వైఎస్ఆర్సిపి పార్టీ నేతలపై.. అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడం.. వారిని ఏ విధంగా ఇబ్బంది పెట్టాలో అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ రాక్షస పాలన సాగిస్తుందన్నారు.



జెసికి వినతి పత్రం అందజేస్తున్న వైసిపి నేతలు

ప్లాస్టిక్‌ను నివారించాలి

ప్రజాశక్తి -నెల్లూరు :సమాజం నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా తొలగించేందుకు అందరూ కట్టుగా కషి చేయాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య కోరారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ గురించి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. డిపిఓ శ్రీధర్ రెడ్డి, డిటిసి చందర్, డీఎస్ఓ విజయ్ కుమార్ ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడంలోనే కాకుం డా తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసిన పాఠ శాల అభివద్ధి కోసం తమ వంతు సహకారం అందించి న వైద్య దంపతుల దాతత్వం అందరి అభి నందనల ను అందుకోంటోంది. మండలంలోని సౌత్ ఆములూరు గ్రామా నికి చెందిన డాక్టర్ మద్దిన రామ య్య చౌదరి, డాక్టర్ మంజులమ్మలు ప్రభుత్వ పాఠశాల అభివద్ధి కోసం సోమవారం రూ. 5 లక్షలు విరాళం అందజేశారు. పాఠ శాల లో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీ ట్ లో డాక్టర్ రామయ్య చౌదరి, డాక్ట ర్ మంజులమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివద్ధికి స హకరించాలని వీరిని ఉపాధ్యా యులు కోరారు. ఆ మేరకు పాఠశాల పూర్వ విద్యార్థులు, డాక్టర్ మద్దిన రా మయ్య చౌదరి, డాక్టర్ మద్దిన మంజులమ్మ దంపతులు ఇచ్చిన రూ. 5 లక్షలతో పాఠశా లలో వేదిక నిర్మాణానికి కేటాయించారు. వేదిక నిర్మాణం కోసం గ్రామ ఉపసర్పం చ్ చావా సుధారాణి, చావా రమేష్ నాయుడు దంపతు లు భూమి పూజ చేశారు.ఉపాధ్యా యులు షేక్. అహ్మద్ బాషా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నవారికి కృతజ్ఞతలు తెలిపారు. మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాస నాయుడు, గుడ్లూరు శ్రీధర్ నాయుడు, గుడ్లూరు మోహన్ రావు, మద్దిన రవీంద్ర నాయుడు, నం బూరు సుధాకర్, మద్ది న అశోక్ నాయుడు, చావా కేశవరావు, వల్లభనేని సతీ ష్, వల్లభనేని ప్రసాద్ సచివాలయ ఇంజనీరింగ్ అసి స్టెంట్ ఎం. సాయి జస్వంత్, ఉపాధ్యాయులు కె వసం తలక్ష్మి, కె. హెప్సీ విద్యుల్లత, కె. సునీత ఉన్నారు.



విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కావలి
విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సులో చేరిన వారికి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు విట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్‌కుమార్ అధ్యక్షత వహించి, విద్యార్థులనుదేశించి ప్రసంగిస్తూ తమ కళాశాలలోని వివిధ వసతుల గురించి వివరించారు. తమ కళాశాల అందిస్తున్న బి.టెక్‌తో పాటు బి.టెక్ మైనర్స్, బి.టెక్ హానర్స్ కూడా పొందే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డైరెక్టర్ వింగ్ కమాండర్ ఐపిసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్లేస్మెంట్ డైరెక్టర్ వంశీమోహన్ మాట్లాడుతూ అంతర్జాతీయ సంస్థలలో ఉద్యోగావకాశాలకు కావల్సిన సాఫ్ట్ స్కిల్స్, ఆప్టిట్యూడ్, కోడింగ్, టెక్నికల్ ట్రైనింగ్‌లలో తాము నియమించిన అధ్యాపకుల ద్వారా శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఇంటర్మీడియట్ లాగా కాకుండా ఇంజనీరింగ్లో ప్రతిరోజూ విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని చిత్తశుద్ధి, అంకిత భావంతో చదివినప్పుడే తల్లిదండ్రులు కోరుకున్న భవిష్యత్తుని పొందగలరని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి వి సునీల్ తెలిపారు. కనీసం నెలకొకసారైనా తమ పిల్లల పురోగతిని కనుక్కోవడానికి తల్లిదండ్రులు తప్పక కళాశాలను సందర్శించాలని తల్లిదండ్రులకు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనాథరెడ్డి సూచించారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించుటకు గానూ తమ కళాశాలను ఎంచుకోవడం ఎంతో సంతోషకరమని, కళాశాల పరిపాలన అధికారి రామకృష్ణ విద్యార్థులను అభినందించారు. విట్స్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ దొడ్ల విద్యాధర కుమార రెడ్డి, అకడమిక్ డైరక్టర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ లిఖిత్ రెడ్డి, అధ్యాపకులు నూతన విద్యార్థిని, విద్యార్థులను ఆశీర్వదించి, హాజరైన తల్లిదండ్రులకు తమ శుభాకాంక్షలను తెలియజేశారు. కళాశాల విభాగాధిపతులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ కొండారెడ్డి, డాక్టర్ మహేశ్వర రావు, డాక్టర్ స్రుజన్ చంద్రా రెడ్డి, డాక్టర్ వెంకయ్య, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ భక్తవత్సల, ఈశ్వరయ్య, అశోక్, పి.డి భాస్కర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

ప్రజాశక్తి-సంగం : మండలంలోని దువ్వూరు తూర్పు హరిజనవాడకు చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు తమ పాఠశాలను వేరొక పాఠశాలలో విలీనం చేయొద్దంటూ సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. తమ పాఠశాల మాకే కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ సోమ్లా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలను విలీనం చేయడం వల్ల తమ పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలను తమ ప్రాంతంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ వారికి వివరించారు.

శాశ్వత ఆధార్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు డివిజన్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో శాశ్వత ఆధార్ కేంద్రం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందిని గమనించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ పట్టణ పరిధిలో రెండు శాశ్వత ఆధార్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఆధార్ కేంద్రం సమస్యలపై స్పందించిన మంత్రి ఆనంకు పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రాభివృద్ధే టిడిపి లక్ష్యం

ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే చంద్రబాబు నాయుడు లక్ష్యం అని, నాగులవరం గ్రామం టిడిపి సీనియర్ నాయకులు, మాజీ టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కాంద్ర రఘురాం నాయుడు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బోగోలు మండలం నాగులవరం గ్రామంలో సోమవారం ఇంటింటికి తిరిగికరపత్రాలను అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాగులవరం టిడిపి నాయకులు తదితరులున్నారు.

మార్గదర్శకులకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆర్థిక స్థితి మంతులు పెద్దమనస్సు చేసుకొని పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా భావించి దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పడే మార్గదర్శకులకు అభినందనీయమని ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని అన్నారు. ఆర్‌డిఒ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నియోజకవర్గంలోని పలు మండలాల్లోని ఇటీవల ముఖ్యమంత్రి సూచనల మేరకు పి4 కార్యక్రమంలో భాగంగా కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శకులను ఘనంగా సన్మానించారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ మార్గదర్శకులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో ఆత్మకూరు తహశీల్దార్ పద్మజాకుమారి, తహశీల్దార్లు, ఎంపిడిఒలు రఫీఖాన్, ఐజాక్ ప్రవీణ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం నివాసులు కందికట్టు శంకరయ్య 18వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కోడలు ప్రముఖ పాత్రికేయులు కందికట్టు నారాయణ - శ్యామల దంపతులు సోమవారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర ద్వారా తుఫాన్ నగర్, జలాల కాలనీలో పేదలకు భోజనం పొట్లాలు వితరణ చేయించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పాత్రికేయులు కందికట్టు.నారాయణ ప్రతి సంవత్సరం తమ సంస్థ ద్వారా పేదలకు సేవలు అందిస్తూ, మానవత్వాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా దాత జర్నలిస్టు కందికట్టు నారాయణకు ధన్యవాదాలు తెలిపారు. వారి తండ్రి శంకరయ్య పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు.

అధిక ధరకు యూరియా అమ్మితే చర్యలు

ప్రజాశక్తి-జలదంకి : రైతులకు యూరియాను అధిక ధరలకు విక్రయించిన డీలర్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని విజయమూరు సహకార వ్యవసాయ సంఘాలకు ఎం.శేషగిరిరావు హెచ్చరించారు. స్థానిక వ్యవసాయ అధికారి శ్రీవాణి అధ్యక్షతన మండల పరిధిలోని ఎరువులు, పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి పిడివి జిల్లా కోఆర్డినేటర్ హాజరయ్యారు.

'శుభదిన భోజన'ను అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - ఉదయగిరి : శుభదిన భోజన కార్యక్రమంను ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని ఎంఇఒ తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దుర్గం పల్లి పాఠశాలను ఆయన తనిఖీ చేసి వారు విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పరిశీలిస్తూ శుభ దిన్ భోజనలో భాగంగా వై.శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్, కూల్ డ్రింక్స్, కేక్స్, ఫ్రూట్స్ అందజేసిన వారి మిత్రుడు బుడ్డ భాయ్ ఆదిలాదిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్.హజరత్, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.టి.హుసేన్ పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడి

- 10 పశువులకు గాయాలు

ప్రజాశక్తి-మనుబోలు : మండలం పడమటి నాయుడుపల్లిలో పిచ్చి కుక్కదాడిలో 10 పశువులు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు పశు వైద్యులకు సమాచారం అందించగా పశువైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.జయచంద్ర సంచార పశు వైద్య వాహనంలో సిబ్బందితో కలిసి వెళ్లి గాయపడిన పశువులను పరిశీలించారు. స్థానిక రైతు సేవా కేంద్రం సహాయకుల ఆధ్వర్యంలో యాంటి రేబిస్ టీకాలు వేసి ప్రాథమిక చికిత్స అందించారు.

పనిచేయని సెల్‌ఫోన్లు మాకొద్దు..

పలుచోట్ల సిడిపిఒ కార్యాలయాల్లో ఫోన్లను వెనక్కు ఇచ్చేసిన అంగన్‌వాడీ కార్యకర్తలు

ఇందుకూరుపేటలో..

కావలిలో..

అనంతసాగరంలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
పనిచేయని ఫోన్లతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇందుకూరుపేట ప్రాజెక్టు కార్యదర్శి ఎస్.కె.మస్తానమ్మ అన్నారు. సోమవారం మండలంలోని సిడిపిఒ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన 2జి ఫోన్లను సిడిపిఒ కార్యాలయంలో అప్పగించారు. ఈ సందర్భంగా మస్తానమ్మ మాట్లాడుతూ యాప్‌లను రద్దు చేయడంతో పాటు పనిభారం తగ్గించాలని డిమాండ్ అదేవిధంగా అంగన్‌వాడీలకు 5జి సెల్‌ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్‌కు ప్రభుత్వం ఇచ్చిన 2జి సెల్ ఫోన్‌లో ఒక్క యాప్ కూడా సరిగా పనిచేయకపోవడంతో అంగన్‌వాడీలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. సాయంత్రం 4 గంటలకు మొత్తం ఆన్‌లైన్ వర్క్ అవ్వకుండా ఉంటే అంగన్‌వాడీలకు అధికారుల నుండి మెమోలు ఇవ్వడం బాధాకరమన్నారు. యాప్‌లు పని చేయక, రిపోర్ట్ ఆన్‌లైన్ చేయక, అంగన్‌వాడీలు ప్రతిరోజూ నరకం చూస్తున్నారన్నారు. యాప్‌లతో అంగన్‌వాడీలకు మానసిక ఆందోళనతో పాటు అనారోగ్యాలు పాడవుతున్నాయన్నారు. టెక్నాలజీ వల్ల పనిభారం తగ్గలేకానీ 2జి ఫోన్ల వల్ల ప్రతిరోజూ పనిభారం పెరిగిపోతున్నదన్నారు. కార్యక్రమంలో ఇందుకూరు పేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు సెక్టార్ లీడర్లు స్వర్ణలత, శారదమ్మ, గీతదేవి పద్మమ్మ, సుజన, సుగుణమ్మ, అనిత, భాగ్యమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సిఐటియు అనుబంధ రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు కావలి ప్రాజెక్టు పరిధిలో 14 సెక్టార్లకు చెందిన అంగన్వాడి వర్కర్లు సోమవారం కావలి సిడిపిఒ ప్రాజెక్టు ఆఫీసులో పనిచేయని ప్రభుత్వ సెల్ఫోన్లను తిరిగి ఇచ్చేసి, తమ నిరసన వ్యక్తం చేశారు. 15 రోజుల క్రితం అంగన్‌వాడీ వర్కర్‌లు తాము ఆగస్టు 4న ప్రభుత్వ ఫోన్లను తిరిగి ఇచ్చేస్తామని, సిడిపిఒకు నోటీసు అందజేశారు. అందుకు ఐసిడిఎస్ అధికారులు ముఖం చాటేశారు. అయినా యూనియన్ నిర్ణయం మేరకు అంగన్‌వాడీ వర్కర్లు తమ ఫోన్లను సెక్టార్‌ల వారీగా ప్యాక్ చేసి, కార్యాలయంలోని సూపెర్‌వైజర్ల గదిలో పెట్టి, అక్కడ ఉన్న సిబ్బందికి తెలియజేసి వచ్చారు. అనంతరం సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్‌లు సక్రమంగా పనిచేయక పోవడంతో వర్కర్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ఫోను యాప్‌ల ద్వారా పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడంతో సెంటర్లో వర్క్ సక్రమంగా జరగక పోవడంతో పని ఎందుకు జరగడం లేదని అధికారుల ఒత్తిడి ఎక్కువైందన్నారు. దాని వల్ల వర్కర్లు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్య పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.కృష్ణయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు జయంతి, సుభాషిణి, జ్యోతిలక్ష్మి, విజయ లత, రఘు రావమ్మ, సౌజన్య, వజ్రమ్మ తోపాటు అంగన్‌వాడీ వర్కర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : అంగన్‌వాడీ వర్కర్లు ప్రభుత్వం తమకు ఇచ్చిన 2జి సెల్‌ఫోన్లు పని చేయడం లేదని సెల్‌ఫోన్లను సిడిపిఒకు ఇచ్చేశారు. యాప్‌లను రద్దు చేయాలని, పని భారం తగ్గించాలని, 5జి సెల్‌ఫోన్లు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్‌కు ప్రభుత్వం ఇచ్చిన 2జి సెల్ ఫోన్‌లో ఒక్క యాప్ కూడా సరిగా ఓపెన్ కావడం లేదనీ బాఫ్రింగ్ అవుతూ తిరుగుతూ ఉంటుందన్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్లు సిడిపిఒ ఆఫీస్‌లో ఇచ్చేశామన్నారు. సెల్‌ఫోన్లు మార్చి ఇచ్చే వరకు అంగన్‌వాడీ వర్కర్లు ఆఫ్‌లైన్‌లో ప్రతిరోజూ రోజు వారి రికార్డు రాస్తారన్నారు. కార్యక్రమంలో సిఐటియు మర్రిపాడు మండల కార్యదర్శి రత్తయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనంతసాగరం ప్రాజెక్ట్ నాయకులు సునీత, లక్ష్మీ, 6సెక్టార్ల నాయకులు పెంచలమ్మ, సునీత, నరసమ్మ ఆదిలక్ష్మీ, అరుణ, జయసుధ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

- సిపిఎం నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం
ఫైనాన్స్ సంస్థ వేధింపులు భరించలేక మనస్థాపానికి గురై చనిపోయిన చినమస్తానయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు అన్నారు. మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో రెండు రోజుల క్రితం చనిపోయిన చినమస్తానయ్య కుటుంబాన్ని మండల సిపిఎం నాయకులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకమరాజు మాట్లాడుతూ తన ఇంటిని తాకట్టుపెట్టి ఆల్దం క్రెడో హోం ప్రయివేట్ సంస్థ నుంచి నగదు తీసుకున్న చిన్న మస్తానయ్య ఆర్థిక పరిస్థితుల వల్ల నగదును తిరిగి చెల్లించలేదని ఫైనాన్స్ వారు తీవ్ర ఇబ్బందులకు గురి చేయగా మనస్థాపానికి గురై చనిపోయారన్నారు. మధ్యతరగతి వారిని అదును గా తీసుకొని ప్రయివేట్ సంస్థ వారు రుణాలను ఇస్తూ నగదును తిరిగి చెల్లించని వారిని విచక్షణారహితంగా చేస్తున్న ఇటువంటి కంపెనీల ఆగడాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలన్నారు. దళిత కుటుంబానికి చెందిన చిన్న మస్తానయ్య భార్య పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం తరపున ఆయన కోరారు. చిన్న మస్తానయ్య మరణానికి కారణమైన వారిని పోలీస్ అధికారులు తగినరీతిలో విచారణ చేపట్టి శిక్షించాలని మండల సిపిఎం నాయకులు గండ వరపు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, గరికపాటి సురేష్, పుత్తేటి మల్లికార్జున పాల్గొన్నారు.

వెలగని వీధి దీపాలు

ప్రజాశక్తి-సీతారాంపురం : సీతారాంపురం పంచాయతీలోని కొన్ని వీధులలో వీధిలైట్లు వెలగటం లేదు. వీధులలో చీకటి కారణంగా విషపురుగుల సంచారం ఎక్కువగా ఉందని వీధులలోని ప్రజలు భయపడుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా గుత్తేదారుడు లైట్లు వేస్తారు అని చెప్తున్నారు కానీ వీధులలో లైట్లు వెలగడం లేదు. ఈ వీధిలైట్ల సమస్య సర్పంచ్ దృష్టిలో ఉంచుకొని వీధిలైట్లు వేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కొండాపురం
ప్రతిఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పొట్టిపల్లిలో గడపగడపకు టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని పేదలకు అందేలా చూస్తామన్నారు. తద్వారా పేద కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గడప గడపప్రోగ్రాం ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికీ 80 శాతం పూర్తయిందని ఆయన అన్నారు. మిగిలిన 20 శాతం కూడా పూర్తి లక్ష్యంగా టిడిపి మండల నాయకులు గ్రామ నాయకులు బూతు కన్వీనర్లు కలిసికట్టుగా పనిచేసి ప్రతి ఇంటికి తిరిగినప్పుడే వారి సమస్యలు తెలుస్తాయన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి ని పరిష్కారానికి అందరూ కషి చేయాలని ఆయన తెలిపారు. అలాగే పట్టుపల్లిలో టిడిపి నాయకులు గృహప్రవేశానికి హాజరయ్యారు. పొట్టిపల్లి నుండి ఎర్రబెల్లి రోడ్డు ఆధునికపురం నుండి గర్భిణపంట రోడ్డు త్వరలో నిర్మాణం చేపడతామన్నారు. తూర్పు ఎర్రబెల్లిలో వివాదంలో ఉన్న వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలినేని చంద్రబాబు, యారవ కృష్ణయ్య, ఏలూరు వెంకటేశ్వర్లు, గద్దె మాధవరావు, ఏలూరి వెంకటరమణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ బ్యాంక్‌కు తొత్తుగా చంద్రబాబు

బుచ్చిరెడ్డిపాలెంలో..

మర్రిపాడులో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు విధానాలకు తొత్తుగా మారి ప్రజలపై భారం మోపేందుకు స్మార్ట్ మీటర్ల విధానాన్ని అమలు చేస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు తీవ్రస్థాయిలో విమర్శించారు. దామర మడుగు, రేబాల, జొన్నవాడ సబ్ స్టేషన్‌ల వద్ద మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి సిపిఎం నాయకులు ఎఇకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గరికపాటి సురేష్ దామర మడుగు కార్యదర్శి, వంజివాక కృష్ణ ప్రసాద్ ఆర్‌ఆర్ నగర్ కార్యదర్శి, పోతంశెట్టి శ్రీనివాసులు బుచ్చి పట్టణ కార్యదర్శి, గండవరపు మల్లికార్జున పల్లెపాలెం కార్యదర్శి, మద్దిశెట్టి సురేష్ జొన్నవాడ కార్యదర్శి, తంబి రమణయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల సభ్యులు సిపిఎం నాయకులు, పుత్తేటి మల్లికార్జున మండల రైతుసంఘం, విస్సా మునిస్వామి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించకుండా అడ్డుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో రెండో రోజు సోమవారం నందవరం విద్యుత్ ఉపకేంద్రం వద్ద వామపక్షాల నాయకులు నిరసన తెలిపి, వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహంతుల్లా, నందవరం సీనియర్ నాయకులు ఎస్ కె మహమ్మద్ గౌస్, కార్యదర్శి షాహిద్, మండల కమిటీ సభ్యులు బి.సుధాకర్, రామానాయుడు పల్లి కార్యదర్శి పంగా సుబ్బారావు, బాబా కరీముల్లా, టైలర్ మస్తాన్, మస్తాన్ ఖాజా పాల్గొన్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : తమ ఇళ్లకు అదానీ స్మార్ట్ మీటర్లు బిగించ వద్దని ధర్నానుదేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మామిళ్లపల్లి మోహన్‌రావు తెలిపారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలనీ కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ శాఖ ఈఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శేషయ్య, బుజ్జయ్య, బాబు, పెద్దన్నా, ఆఫ్రోజ్, హారి, సురేష్, సర్దార్, శ్రీనివాసులు, విజకుమార్, ఛాన్ బాషా, మోహన్, పాతిమ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-ముత్తుకూరు
స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి గడ్డం అంకయ్య మాట్లాడుతూ పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ ఆర్ నిధులను గ్రామాల ప్రజలకు ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు. మత్స్యకారేతర ప్యాకేజీ బ్యాలెన్స్ రూ.18050 వెంటనే పంపిణీ చేయాలని కోరారు. పొల్యూటర్స్ పే ప్రకారం కుటుంబానికి 30 కేజీల బియ్యం రూ.3వేల నగదును పంపిణీ చేయాలని పరిశ్రమల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని తదితర డిమాండ్లతో తహశీల్దార్‌కు అర్జీ అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దుంపల ఏడుకొండలు, మహిళా సంఘం మండల కార్యదర్శి మన్నే పద్మ, ఈపూరు ఉమా, పాలెపు మస్తానమ్మ, పోలమ్మ, దార ముత్యాలమ్మ, ఆదెమ్మ, తదితరు పాల్గొన్నారు.

మహిళల సాధికారతకు ఐద్వా కృషి

- రిటైర్డ్ డికెడబ్ల్యు కళాశాల లెక్చరర్ బి.భారతి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
మహిళల సాధికారతకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పనిచేస్తుందని విశ్రాంత డికెడబ్ల్యు కళాశాల ఉపాధ్యాయురాలు బి.భారతి అన్నారు. సోమవారం మండలంలోని కొత్తూరు షాదీమంజిల్ వద్ద అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో 16వ జిల్లా మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐద్వా నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీతో పాటు భారతి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐద్వా మహిళల అభివృద్ధి కోసం హక్కుల సాధన కోసం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో 3లక్షలు మంది, జిల్లాలో 5వేల మంది మహిళలు సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంఘం ఐద్వా అన్నారు. దేశంతో పాటు రాష్ట్రంలో పసిపిల్లలపై, మహిళలపై లైంగింక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు మితిమీరి పోతున్నాయన్నారు. జిల్లాలో విద్యా వైద్యం స్థానిక సమస్యలపై, సమానతల కోసం అనేక కార్యక్రమాలు ఐద్వా నిర్వహిస్తుందన్నారు. అదేవిధంగా ఇటీవల పెరిగిపోతున్న మద్యం,మత్తు పదార్థాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. హింసలేని సమాజం కోసం, మహిళలను చైతన్య పరిచేందుకు ఐద్వా అనేక పోరాటాలు చేస్తుందన్నారు. ఉపాధ్యాయ, బ్యాంకు, ఎల్ఐసి తదితర మధ్యతరగతి ఉద్యోగ మహిళల సమస్యల పరిష్కారం కోసం ఐద్వా పోరాడుతుందన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు, కార్యక్రమాలు రూపుదిద్దుకునేందుకు అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం జిల్లా మహాసభలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి సిహెచ్ సుజన, విశ్రాంత ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, ఐద్వా మండల అధ్యక్షురాలు షేక్ సల్మా, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం : ఎంఇఒ

ప్రజాశక్తి-ఉదయగిరి
విద్యార్థులు యోగా చేయడం వల్ల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎంఇఒ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక నార్త్ పాఠశాలను ఆయన తనిఖీ చేసి ప్రార్థనా సమయానికి పాఠశాల చేరుకుని ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే యోగా చేస్తూ ప్రతి విద్యార్థి యోగా చేయాలని యోగా చేయడం వల్ల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడడమే కాక విద్యార్థులు మంచి హుషారుగా ఉంటారన్నారు. అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులు ప్రతిరోజు యూనిఫారం, బూట్లు వేసుకుని పాఠశాల సమయానికి క్రమశిక్షణతో ప్రతిరోజు హాజరయ్యే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థులచే స్వయంగా ఎస్ఆర్‌కె విఎం కిట్ల అథెంటిఫికేషన్ వేయిస్తూ త్వరితగతిన అందరి విద్యార్థులను పూర్తి చేయాలని సూచించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యాస్ నిక్షేపాల కోసం 'మిషన్ అన్వేషణ'

ప్రజాశక్తి-కావలి
కావలి తీరప్రాంతంలో ఓఎన్‌జిసి వారు పెట్రోల్, గ్యాస్ నిక్షేపాల కోసం సర్వే చేపట్టారు. ఆ మేరకు తవ్వకాలు చేస్తున్న అడ్వంట్ కంపెనీ ప్రతినిధులు సోమవారం కావలి ఎం.సన్నీవంశీకృష్ణ రెవెన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్‌ను కలిసి వివరాలు తెలిపారు. భూగర్భంలో పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిక్షేపాలు ఉన్నాయని ఉద్దేశంతో ఓ.ఎన్.జి.సి. ఆదేశాల మేరకు జిల్లాలోని సముద్ర తీర మండలాల్లో మిషన్ అన్వేషణ పేరుతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. కావలి, అల్లూరు, దగదర్తి, బోగోలు, విడవలూరు, కొడవలూరు, జలదంకి, కలిగిరి, వింజమూరు, దుత్తలూరు తదితర మండలాలలో ఆయిల్ నిక్షేపాలు ఉన్నాయని ఓఎన్‌జిసి అధికారులు వారు సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. కనుక గ్రామస్తులు రైతులు ప్రతిఒక్కరూ ఈ సర్వేకు తహశీల్దార్ అందరూ సహకరించాలని ఆర్‌డిఒ తెలియపరిచారని అడ్వంట్ కంపెనీ పిఆర్‌ఒ దూడల సుధీర్ పేర్కొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, NELLORE. (BEING THE ESTATE ABOLITON TRIBUNAL : NELLORE)
C.M.A.No. 14 / 2023
1. **Aduru Bala Krishnaiah** (Died)
2. **Aduru Navanadulaiah** (Died)
3. **Aduru Siddaiah**
and 8 others - Appellants
Vs
1. **Aduru Ramasubbamma** (Died)
2. **Aduru Vijayalakshmi**
and 16 others - Respondents
Notice
To,
R8. Golla Girijamma, W/o **Sudhakar Rao,** Flat No. 402, Chandra Residency, 1-7-5723/1, Gemini Colony, Mushirabad, Hyderabad.
R14. Vedicherla Sugunamma, W/o Late **Venkaiah,** Nalajalamma Veedhi, Gudur Town.
పై నెంబరున అప్పిలెంట్స్ పై తెలిపిన కోర్టులో మీపై C.M.A.No. 14 / 2023 ను దాఖలు చేసియున్నారు. సదరు C.M.A. లో మీకు నోటీసు నిమిత్తం **తే14-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
వేనాటి చంద్రశేఖర రెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the III Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 126 / 2023
State Bank of India, RASMEC, Vedayapalem, Nellore, represented by its **Chief Manager** - Plaintiff
Vs
1. **Chandesh Babu Vaddiguntta** and another - Defendants
Notice
To,
D1. Chandesh Babu Vaddiguntta, S/o V.Ravindra Naidu,
D2. Ravindra Vaddiguntta, S/o **V.Siddaiah,** D1, D2 are residing at 17/1/105, 3rd Floor, Trunk Road, Nellore.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పమిడి ఝాన్సీ, బి.కాం., ఎం.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి : ఒంగోలు
D.O.P.No. 3/2025
కోటా @ ఇత్తడి అనుషా - వాది
వర్సెస్
ఇత్తడి వెంకటరావు - ప్రతివాది
టు,
ఇత్తడి వెంకటరావు, తండ్రి **వెంకట స్వామి,** పలుకూరు గ్రామం, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
అయ్యా,
పై నెంబరు గల పిటిషన్‌లో వాది మీకు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను ఎన్నో పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున కనుక సదరు శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు ఈ నోటీసు పంపవలసినదిగా ఆర్డరు చేస్తూ పై పిటిషన్ **తేది:22-08-2025 న** వాయిదా వేసియున్నారు. ఆ తేదిన మీరు **ఉదయం 10.30 నిముషములకు** పై కోర్టులో స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
వాయిదా తేది: **22-08-2025**
స్థలం : **ఒంగోలు**
// కోర్టు వారి ఆదేశానుసారంగా //
యస్.వెంకటేశ్వర్లు
షేక్.యాసిన్ బాషా
న్యాయవాదులు
కందుకూరు మరియు ఒంగోలు
సెల్: **81063 03902, 99666 67328**

In The Court of The Principal Senior Civil Judge : Nellore
S.O.P.No. 74 / 2025
Netrambaka Kamakshi - Petitioner
Versus
1. **Netrambaka Vinay Kumar**
2. **Netrambaka Nirupa @ Tallapaka Nirupa**
3. **Netrambaka Seshamma**
4. **The Branch Manager,** LIC Office, Branch-I, Beside TTD Kalyanamandapam, PB No.16, Dargamitta, Nellore-524003, SPSR Nellore District. - Respondents
జనరల్ నోటీసు
పై నెంబరున పిటిషనరుకు భర్తగారైన నెట్రంబాక శ్రీనివాసులు తే06-05-2025దిన చనిపోయినందున, ఆయనకు 4వ రెస్పాండెంట్ నుండి రావాల్సిన ఈ క్రింది షెడ్యూలులో చూపిన పాలసీల తాలూకు అమౌంట్‌లలో 1/4వ భాగమును తీసుకొనుటకు గాను ఆయన వారసురాలిగా గుర్తించి వారసత్వపు సర్టిఫికేట్ మంజూరు చేయమని కోరుతూ పై పిటిషనరు పై తెలిపిన కోర్టులో S.O.P.No. 74 / 2025 ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరి కైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే11-08-2025ది** న ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.
PETITON SCHEDULE
1. Under what Account, the petitoner is Entitled to claim succession certificate : As one of Class-1 legal heirs of the deceased Netrambaka Srinivasulu.
2. Life Insurance Assured amount Under Policy No.659667444, Stood in the name of Netrambaka Srinivasulu : Rs.12,50,000-00,
3. The petitioner is entitled to claim 1/4th share of the sum assured : Rs.3,12,500-00
4. Life Insurance assured amount under Policy No.842238137 stood in the name of Netrambaka Srinivasulu : Rs.2,00,000-00
5. The petitioner is entitled to claim 1/4th Sare of the sum assured : Rs.50,000-00
Total assured amount Rs.14,50,000-00
1/4th share of the petitioner Rs.3,62,500-00
మలిరెడ్డి శ్రీనివాసులు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.